

నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 26, మే 2025 పేజీలు - 8


# పులిచింతల ప్రకృతి ఒడిలో ఒక అద్భుతం

- ఉత్తమ్‌సార్ మీ చూపు కోసం ఈ ప్రకృతి అందాలు ఎదురు చూస్తున్నాయి
- టూరిస్ట్ హాబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రజల విన్నపం
- లక్నవరం కంటే మించిన అందాలు మా పులిచింతల్లో ఉన్నాయి







చింతలపాలెం, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొన్ని కిలోమీటర్ల దూరంలో చింతలపాలెం మండలంలోని పులిచింతల ప్రాజెక్టు నదీ ప్రవాహం చుట్టూ విరిసిన కొండలు, ప్రశాంతమైన గ్రామీణ వాతావరణం. ఇది లక్నవరం కన్నా మిన్న అని మేము గర్వంగా చెప్పగలం. అయితే ఇప్పటికి ఇది ప్రపంచానికి తెలియని మణిపూసలా కనిపిస్తోంది. ప్రతి శని, ఆదివారాలు దూర ప్రాంతాల నుండి సందర్శకులు వచ్చి ఈ ప్రాంత అందాలను, సిరిసంపదను ఆస్వాదిస్తున్నారు. పులిచింతల బ్యాక్ వాటర్ మీద పడవ ప్రయాణం అంటే అనుభూతిని మాటల్లో చెప్పలేం. అటువంటి అందమైన స్థలాన్ని పూర్తిస్థాయిలో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేస్తూ ఇది స్థానిక అభివృద్ధికే కాకుండా రాష్ట్రానికి మంచి పేరు తీసుకరావచ్చు. ఇక్కడ చేపల కూరఫేమస్ ఈ పులిచింతల ప్రాజెక్టు సందర్శకులకు ఫేమస్ అంటే చేపల కూర అని చెప్పాలి. ఆదివారం వచ్చిందంటే స్టాల్స్ మొత్తం బీజీ అయిపోతాయి. ఈ చేపల కూరకు తెలంగాణ మొత్తం ఫ్యాన్స్ ఉన్నారు.

**ఉత్తమ్ సార్ మీ చూపు మా పులిచింతల వైపు వీడాలి**



మీ శ్రద్ధ ఒకసారి ఈ ప్రాంతాన్ని తాకితే పులిచింతల ప్రాజెక్టు తెలంగాణ టూరిజం మ్యాప్‌లో ఒక అపురూప రత్నంగా వెలుగుతుంది. చుట్టు కొండలతో అలరించిన మా పులిచింతల బ్యాక్ వాటర్ పడవ ప్రయాణానికి పరిపూర్ణంగా తగినదిగా ఉంది. శని, ఆదివారాలు వందలాది మంది సందర్శకులు వస్తుంటే తగిన సదుపాయాలు లేక నిరాశ చెందుతున్నారు. మీ ఆశీస్సులతో బోటింగ్, పార్కులు, వ్యూ పాయింట్లు, లైట్ షోలు వంటి సౌకర్యాలు కల్పిస్తే పర్యాటకంలో ఒక అధ్యాయం మొదలవుతుంది. మా గ్రామీణ జీవనశైలి, ప్రకృతి ఆందాలు ప్రపంచానికి పరిచయం అవుతాయి.



# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పాలనాధికారుల పరీక్ష

- 276 మంది హాజరు కావలసి ఉండగా...

241 మంది పరీక్షకు హాజరు... 35 మంది పరీక్షకు గైర్హాజరు

- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా కేంద్రంలో నాగార్జున కళాశాలలో ఆదివారం మనం కింద కోసం పెడితే ఒక అర్థం కావాలి నిర్వహించిన గ్రామ పాలన అధికారుల పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష ప్రారంభమైన వెంటనే జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్ కలిసి గ్రామ పాలనాధికారుల పరీక్షను తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ఇన్విజిలేటర్లతో పరీక్ష తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా పరీక్షకు హాజరైన వారు, గైర్హాజరైన వారి వివరాలను, పరీక్షా కేంద్రంలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు, బందోబస్తు, తదితర అన్ని అంశాలను పరిశీలించారు. కాగా నల్గొండ జిల్లా నుండి గ్రామ పాలన అధికారుల పరీక్షకు 276 మంది హాజరు కావలసి ఉండగా 241 మంది పరీక్షకు హాజరయ్యారు. 35 మంది పరీక్షకు గైర్హాజరైనట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పాలనాధికారుల పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అధనపు కలెక్టర్, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, తహసిల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

# కోదాడ మార్కెట్ సర్వతోముఖ అభివృద్ధికి కృషి

- మార్కెట్ అభివృద్ధికి ఎన్ని నిధులైన కేటాయిస్తాం
- పశువుల సంతకు ప్రత్యేక స్థలం కేటాయింపుకు కృషి
- మంత్రులు తుమ్మల, ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి



కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అన్ని అంగులతో కొత్త టెక్నాలజీతో కోదాడ వ్యవసాయ మార్కెట్‌ను అభివృద్ధి చేస్తామని భారీ నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కోదాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు. ఆదివారం కోదాడ వ్యవసాయ మార్కెట్

మిగతా 3లో

# కేరళను తాకిన 'నైరుతి'

- 16 ఏళ్ల తర్వాత రాష్ట్రానికి త్వరగా రుతుపవనాలు
- రైతులకు చల్లని కబురు

**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**



ఖరీఫ్ సీజన్ కోసం ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న రైతులకు చల్లని కబురు వచ్చేసింది. దేశానికి అత్యధికంగా వర్షపాతానిచ్చే నైరుతి రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. సాధారణం కంటే ఎనిమిది రోజుల ముందే ఈ రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించినట్లు భారత వాతావరణ విభాగం వెల్లడించింది. మరో రెండు, మూడు రోజుల్లోనే ఇవి ఏపీలోకి విస్తరించే అవకాశముంది. వీటి ప్రభావంతో జూన్ రెండో వారం నుంచి రాష్ట్రం, జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాధారణం గా జూన్ 1 నాటికి రుతుపవనాలు పలకరిస్తుంటాయి. ఈసారి మాత్రం చాలా ముందుగానే నైరుతి వచ్చేసింది. అంచనాల కంటే ముందుగానే రుతుపవనాలు రావడం 16 ఏళ్లలో ఇదే తొలిసారి. చివరిసారిగా 2009లో మే 23నే నైరుతి రుతుపవనాలు కేరళ రాష్ట్రాన్ని తాకాయి. గతేడాది మే 30న రాగా 2023లో వారం రోజులు ఆలస్యంగా జూన్ 8న నైరుతిలోకి ప్రవేశించింది. 2022లో మే 29న, 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న రుతుపవనాలు కేరళకు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషి స్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీ తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం. దేశ వ్యవసాయ ఉత్పత్తి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై వర్షాలు ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ క్రమంలో 2025 నాటికి సగటు కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండి

మిగతా 3లో

# తోటివారి పట్ల ప్రేమ క్షమా గుణాలను కలిగి ఉండాలి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః క్యాథలిక్ విశ్వాసులు చూపిన సన్మార్గంలో నడుస్తూ దైవచింతనతో పాటు తోటి వారి పట్ల ప్రేమ,క్షమా గుణాలను క లిగి ఉండాలని పూర్వ విచారణ గురువు ఫాదర్ మరయ్య అన్నారు.ఆదివారం పట్టణంలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో ఫాదర్ మరయ్య వీడ్కోలు కార్యక్రమాన్ని నూతన విచారణ గురువు ఫాదర్ సాగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫాదర్ మరయ్యకు విచారణ సభ్యులు అంగుళీకమును బహుకరించి, శాలువా,పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువు జీవితం క్రీస్తు సేవకే అంకితమన్నారు. గత ఏడు సంవత్సరాలుగా హుజూర్‌నగర్ విచారణలో తనకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన గురువు సాగర్‌కు కూడా తమ తోడ్పాటును, సహకారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సిస్టర్ జ్ఞానసుందరి, పుష్ప, క్యాథలిక్ విశ్వాసులు పాల్గొన్నారు.

# తెదేపా మహానాడును విజయవంతం చేయాలి



మిర్యాలగూడ టౌన్,మేజర్‌న్యూస్ః తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న పార్టీ ప్రతినిధుల మహాసభలో భాగంగా ఈ నెల 27,28,29 తేదీల్లో కడపలో నిర్వహిస్తున్న మహానాడులో టిడిపి కుటుంబ సభ్యులందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని టిడిపి రాష్ట్ర నాయకులు పోగుల సైదులుగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పార్టీ నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల కోసం ఏర్పాటు చేయబడిన తెలుగుదేశం పార్టీ ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అనే నినాదంతో తెలుగువాడి ఆత్మగౌరవ ప్రతీకగా తెలుగు ప్రజల కోసం పుట్టుక వచ్చింది తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదల కడుపు నింపేందుకు రెండు రూపాయలకే కిలోబియ్యం, పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీలకు రాజకీయ అవకాశం కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.

### ఎస్ఎస్ఆర్ హైస్కూల్‌లో

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ హైస్కూల్‌లో 2001-2006 విద్యార్థులు 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకొని, విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను చాలా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ ప్రధానోపాధ్యాయులు మాధగోని బిక్షం గౌడ్, చంద్రమౌళి, ఉపాధ్యాయులు శివకుమార్, రాజు, మహేష్, వెంకన్న, ఉస్మాన్, రషీద్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కేశవరం మల్లేష్, చంద్రబాబు, నాగరాజు, గోదల సంపత్ రెడ్డి, బండారు భాస్కర్, శేఖర్,వెంకటేష్, రాజు, విజయ్, గణేష్, పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన బాలుడు



మిర్యాలగూడ టౌన్,మేజర్‌న్యూస్ః మండలంలోని బొర్రైపాలెం అన్నారం గ్రామానికి చెందిన వి.జగదీష్ (15) ఈ నెల 23వ తేదీన మిర్యాలగూడలోని బంధువుల ఇంటికి పెళ్ళికి వెళ్లాడు. పెళ్లి కార్యక్రమాలు పూర్తయిన తరువాత అదేరోజు సాయంత్రం 5 గంటల నుండి కనిపించడం లేదు. ఫోటోలోని వ్యక్తి ఎవరికైనా కనిపించినట్లయితే కింద తెలిపిన ఫోన్ సమాచారం అందించాలని ఒకటవ పట్టణ పోలీస్టేషన్ అధికారులు 87126 70149, 9010663785, 9966791996, 9908782408, 9347563691 సెల్‌నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

# రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం రైతులను ప్రోత్సహించేందుకు 50% సబ్సిడీ పై జిలుగు విత్తనాలు 10క్వింటాల్, జనుము 5 క్వింటాలు శివన్నగూడ ఎఫ్ఏసిఎస్ సొసైటీలో మండల రైతులకు అందుబాటులో ఉన్నాయని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సాహస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిలుగు 30కేజీ బ్యాగ్ రూ.2137.50 ఉంటుందని కావలసిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకొని వ్యవసాయ విస్తరణ అధికారికి అందజేయాలని ఆయన మండల రైతులకు సూచించారు.

# సిపిఐ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : జూన్ 6న జరుగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల 15వ మహాసభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, కార్యవర్గ సభ్యులు బుర్ర శేఖర్, ఎరకల నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ప్రతిపక్షాలకు లేదని మర్రిగూడ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటంపేట బాలయ్య అన్నారు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో నిరుపేద ప్రజలను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిందని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని నియంతలా పాలించినందుకే ప్రజలు కెసిఆర్ పై వ్యతిరేకతతో ప్రజా పాలన రావాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించినట్లు బాలయ్య తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా పాలన సాగిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని ఉచిత సన్నబియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అమలు చేస్తుంటే ప్రతిపక్షాలు విమర్శించడం సరికాదన్నారు. ఫామ్ హౌస్‌కి అంకితమైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు అసెంబ్లీకి వెళ్లడం లేదని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రజా పాలనను రాష్ట్ర ప్రజలు అభిమానిస్తున్నారని పది సంవత్సరాలు పాలించిన కేసీఆర్ పాలనకు కాంగ్రెస్ ప్రజా పాలనను ప్రజలు గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమ పథకాలతో అభివృద్ధి చేస్తుంటే ప్రతిపక్షాలకు మింగుడు పడక రేవంత్ రెడ్డి సర్కార్ పై బురద చల్లడం సరికాదని ఆయన హితవు పలికారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం ఇబ్రహీంపురం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన మర్యాల నరేష్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి అన్నం కుటుంబ సభ్యులు 20వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నం కిషన్ రెడ్డి, అన్నం మహిపాల్ రెడ్డి,అన్నం ఇంద్రారెడ్డి, దయాకర్ రెడ్డి, బాల్‌రెడ్డి, అన్నం పుష్పమ్మ, అన్నం తరుణ్, అన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నవోదయ ఉన్నత పాఠశాలలో 2009-10

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలకేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల 2009-10 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుర్రంపోడ్ ఎస్సై పసుపులేటి మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారికి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు వారి బాల్య స్మృతులను నెమరు వేసుకుని ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహా రెడ్డి,రావుల వెంకట నారాయణ గౌడ్, పన్నాల గోపాల్, మల్లేశం, పూర్వ విద్యార్థులు వెంకట్ రెడ్డి, రేపాక కోటేష్, శివరాజ్, జగపతిబాబు, గాసిరాం, జానీ పాషా, కంచర్ల భవాని, రాజేశ్వరి, దామ కవిత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

### నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి

# మానవత్వం చాటుకున్న పాల్వాయి స్రవంతి

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రానికి చెందిన పందుల గాలయ్య ధనమ్మల కుమారుడు పందుల నరసింహ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి పందుల నరసింహ కుటుంబాన్ని ఫోన్‌లో పరామర్శించి, వ్యక్తిగత సహాయకులు పాల్వాయి వెంకటరెడ్డి ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపించారు. అట్టి నగదును ఆదివారం స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా పందుల నరసింహ నివాసానికి వెళ్లి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వాయి వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య, ఎలగలగూడెం తాజా మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు అయితగోని విజయ్ గౌడ్, రాము, పందుల సురేష్,పందుల పాపయ్య, మార్త మోహన్ రెడ్డి, గజ్జల బాలరాజు గౌడ్, జిట్టగోని మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపాలన అధికారి పరీక్షలు ప్రశాంతం

భువనగిరి, మేజర్‌న్యూస్ : గ్రామ పాలన అధికారి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగినట్లు జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో ఏర్పాట్లు చేసిన గ్రామ పాలన అధికారి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు తెలియజేశారు. ఈ పరీక్షకు 151 మందికి గాను 12మంది ఆబ్సెంట్ కాగా, 139 మంది పరీక్షకు హాజరయ్యారయినట్లు పేర్కొన్నారు. అధికారుల సమన్వయంతో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించినట్లు కలెక్టర్ వివరించారు. లెక్టర్ వెంట అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆర్డీవో కృష్ణారెడ్డి, వెన్నెల కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అభిషేకం వివరములు తెలుసుకుంటున్న ఈవో

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం వెంకట్రావు ఐఏఎస్ కార్యనిర్వాహణాధికారి, సంచాలకులు దేవదాయశాఖ వారు ఆకస్మికముగా ఉదయము 4 నుండి దేవస్థానం మాడ వీదులు, ఆలయము, ఆలయ పరిసర ప్రాంతములు పరిశీలన చేసారు. కొండపైన ఆలయ మాడవీదులు పరిశుభ్రత పనులు పరిశీలించి ప్రతి రోజు ఆలయము మూసి వేసిన తదుపరి క్లీనింగ్ చేయించుటకు కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌లను మందలించారు. పరిశుభ్రత పనులన్నియు ఉదయము 04.30 లోగా తప్పని సరిగా పూర్తి చేయుటకు ఆదేశించినారు.శ్రీ స్వామి వారి అభిషేకములో పాల్గొన్న భక్తులతో మాట్లాడి దేవస్థాన వసతి గదులు, పలు వనరులపై ఏర్పాట్ల విషయములో అడిగి వివరములు తెలుసుకున్నారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణలో పాల్గొన్న నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : హాలియా పట్టణంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి గార్డెన్స్ నందు మాజీ కౌన్సిలర్ ప్రసాద్ నాయక్ కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో పెద్దలు ఏడవల్లి విజయేంద్ర రెడ్డితో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి. ఎమ్మెల్సీ తో పాటు మాజీ ఎంపీపీ అల్లిపెద్దిరాజు యాదవ్, మాజీ హాలియా మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వద్దే సతీష్ రెడ్డి, పి.ఏ.సి.యస్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి, మాజీ తిరుమలగిరి సాగర్ మండల బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు బీవీ రమణ రాజు, పెద్దలు గార్లపాటి వాసులు, మాజీ కౌన్సిలర్ నల్లబోతు వెంకటయ్య, మాజీ కో-ఆప్షన్ చాపల సైదులు, కొమ్మన బోయిన చంద్రశేఖర్ గౌడ్, చీకేయూత్ అధ్యక్షుడు బండి రమేష్, రావులపాటి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మడేలయ్యా, సీతాలమ్మ, ఈదమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

## మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు గణపతి మడేలయ్యా, సీతాలమ్మ, ఈదమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం చింత పల్లి మండలం తక్కల్లపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ గణపతి మడేలయ్యా సీతాలమ్మ, శివ నంది ఈదమ్మ కీర్తి ద్వజ పోతురాజు విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలమర్చుకోవాలని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ పొగాకు శ్రీశైలం, జగదీశ్ గౌడ్, రజక సంఘం సభ్యులు , గ్రామ ప్రజలు ఉన్నారు.

# కోదాడ మార్కెట్ సర్వతోముఖ అభివృద్ధికి కృషి

(మొదటిపేజీ తరువాయి)

కమిటీతో మార్కెట్ అభివృద్ధిపై కోదాడ చైర్‌పర్సన్, పాలకవర్గ సభ్యులతో హైదరాబాదులో భారీ నీటిపారుదల శాఖ మంత్రి నివాసంలో మంత్రి ఉత్తమ్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిల సమక్షంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన మంజూరు చేస్తానని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. మరొక చోట అనువైన ప్రాంతంలో ప్రత్యేకంగా పశువుల సంత ఏర్పాటుకు స్థలం కేటాయిస్తామని మంత్రులు తెలిపారు. మార్కెట్ అభివృద్ధితో పాటు రైతులకు పొలాలకు వెళ్లే దారులుకు మట్టి రోడ్లు మంజూరు చేయాలని పొలాలకు రైతులు వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలానికి ఒక గోదమ్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మంత్రులను ఎమ్మెల్యేను చైర్‌పర్సన్ పాలకవర్గ సభ్యులు కోరారు. రైతుల సమస్యల పరిష్కారాన్ని మంత్రులు ఎమ్మెల్యే కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో పాలకవర్గంతో పాటు అధికారులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న పాండురంగారావు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం, తీదేడు(వెంకటంపేట)గ్రామానికి చెందిన సందే వెంకటేష్, ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుడి తండ్రి సందే సాయిలుకు 1000 రూపాయల నగదు, 25 కిలోల బియ్యంలను ఆర్థిక సహాయం చేసి మద్రు పాండురంగారావు అందజేశారు. గ్రామంలో ఎవ్వరు చనిపోయినా ఈ విదంగా ఆర్థిక సహాయం చేస్తున్న మద్రు పాండురంగారావును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, కాయితి శ్రీనివాస్ రెడ్డి, సందే లక్ష్మయ్య, పల్లెటి నర్సింహ, మల్లిగారి. యాదయ్య, చంద్రయ్య, రాజయ్య, ఎల్లయ్య, కోటయ్య, రొడ్డ శ్రీను, సాయి, సందే బిక్షం, సందే వెంకటయ్య, రామలింగం, కిరణ్, వంకేశ్వరం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న చింతకుంట్ల రాకేష్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుప్పాల నరేష్ ఆహ్వానం మేరకు తక్కళ్లపెల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ గణపతి మడేలయ్యా, సీతాలమ్మ శివ నంది ఈదమ్మ కీర్తి ధ్వజ పోతురాజు విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో చింతపల్లి మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఆవుల రమేష్, దేవరకొండ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చింతకుంట్ల రాకేష్ పాల్గొన్నారు. సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వారికి శాలువాతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైపు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం తిరుమల వెంకటేశ్వర స్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన 25వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆయన ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి కృషితో తెలంగాణ రాష్ట్రం ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధిస్తుందని అన్నారు.

# కేరళను తాకిన 'నైరుతి'

(మొదటిపేజీ తరువాయి)

అంచనా వేసింది. ముందస్తు వర్షాలు వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, నూనెగింజల విత్తనాలను పెంచుతాయని రబీ సీజన్‌కు ముందు జలాశయాల నీటి మట్టాన్ని పెంచుతాయని ఆయా వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, అరేబియా సముద్రంలో దక్షిణ కొంకణ్ తీరానికి సమీపంలో అల్పపీడనం బలపడి వాయుగుండంగా మారింది. ఇది గంటకు 6 కిలోమీటర్ల వేగంతో తూర్పు వైపు కదలుతోంది. మరికొన్ని గంటల్లో ఇది రత్నగిరి, దపోలి మధ్య దక్షిణ కొంకణ్ తీరాన్ని దాటే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దీని ప్రభావంతో పశ్చిమ తీరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.

# కర్మన్‌ఘాట్ ఆంజనేయస్వామిని దర్శించుకున్న 'గొంగిడి' దంపతులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా కర్మన్ ఘాట్ ఆంజనేయస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొంగిడి దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## యాదగిరిగుట్టలో భక్తజన సందోహం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : వరుస వేసవి సెలవులు కావడంతో ఆదివారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. ఆలయంలో స్వామి అభిషేక పూజల్లో, నిత్యకల్యాణంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల,సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.



# వెదిరే మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన పలువురు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీఎం రేవంత్ రెడ్డి దగ్గరి బంధువు వెదిరే మధుసూదన్ రెడ్డి ఇటీవల మరణించారు. ఆదివారం దశ దిన కర్మ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి ఎనుముల గీత హాజరై వెదిరే మధుసూదన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ అందరినీ ఆప్యాయంగా పలకరించే ఆయన మరణం అందరికి మరియు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. అనంతరం కుమారులు అయిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘా రెడ్డి, వేదిరే శ్రీనివాస్ రెడ్డి,వేదిరే విజయేం దర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. దశ దిన కర్మకు హాజరై నివాళు లర్పించిన వారిలో నిజామబాద్ ఎమ్మెల్యే భూపతి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, టిపిసిసి రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి, చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ సర్పంచులు జాల వెంకటేశ్వర్లు, పాలకూరి యాదయ్య, మాదగోని రాజేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి, శంకు శంకర్, బోయపర్తి ప్రసాద్, జీడిమడ్ల దశరథ, బాజ మనోజ్, బోయపర్తి లింగయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు వీరమల్ల అశోక్, జీడిమడ్ల యాదయ్య, మొగుదాల యాదయ్య పాల్గొన్నారు.

మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దగ్గర బంధువు వేదిరే మధుసూదన్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెదిరి మధుసూదన్ రెడ్డి దశదినకర్మకు హాజరై చిత్రపటానికి నివాళు లర్పించినారు. అనంతరం వెదిరే మధుసూదన్ రెడ్డి కుమారులు వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘా రెడ్డి, వేదిరే శ్రీనివాస్ రెడ్డి, వెదిరే విజేందర్ రెడ్డిలను పరామర్శించినారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మారగోని అంజయ్య గౌడ్, ఎలగలగూడెం తాజా మాజీ ఉప సర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి వెంకట్ రెడ్డి, అయితగిని విజయ్ పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేత



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్వహిస్తున్న ఫ్లై ఓవర్ పనులలో భాగంగా బస్టాండ్ వనిపాకల రోడ్డులో అండర్ పాస్ నిర్మించాలని కోరుతూ కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డిని ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి మాస శ్రీనివాస్ చిట్యాల పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకులు రుద్రవరం లింగస్వామి బిజెపి నాయకులు కందాటి చంద్రారెడ్డి ముక్కామల పరమేష్ వివిధ పార్టీల నాయకులు ఆగు అశోక్, గంజి శ్రీరామ్, కే.వెంకన్న, గడ్డం గోవర్ధన్, జిల్లా విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బంది లేకుండా అండర్ పాసింగ్‌లు ఏర్పాటు చేస్తాం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణ కేంద్రంలో జరుగుతున్న ఫ్లైఓవర్ బ్రిడ్జ్ పనులలో వనిపాకల రోడ్డు, బస్టాండ్ దగ్గర అండర్ పాసింగ్ ఇవ్వాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవసరా లను దృష్టిలో పెట్టుకొని చిట్యాల వ్యాపారస్తులకు, ప్రజలకు సమస్య రాకుండా కోరిన విధంగా అండర్ పాసింగ్ ఇవ్వడం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, అఖిలపక్ష నాయకులు పోకల దేవదాసు, నారబోయిన శ్రీనివాసులు, జడల చిన్న మల్లయ్య, బెల్లి సత్తయ్య, మాస శ్రీనివాస్, ఎండి అక్బర్, ఏళ్ల బయన్న, శివకోటి యాదగిరి, బాలరాజు, గంజి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# కొంపెల్లి శ్రీ వేణికి ఘననివాళి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం సభ్యురా లు, ఐద్వా పట్టణ మాజీ అధ్యక్షురాలు కొంపెల్లి శ్రీవేణి సంతాప సభకు మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు హాజరై మాట్లాడుతూ కడవరకు కమ్యూనిస్టు కార్యకర్తగా పని చేసిన శ్రీవేణి, తండ్రి గజం పాండురంగయ్య కూడా సిపిఎం నాయకుడిగా పుట్టపాక మంచి పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.ఈ సందర్భంగా శ్రీ వేణి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఆయన జోహార్లు అర్పిం చారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు జిట్ట కృష్ణ, చింతపల్లి కృష్ణయ్య, ఆమె భర్త కొంపెల్లి రమేష్, కుమారులు అచ్యుత్, అక్షయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : నిత్యం నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుంటూ వాటి సమస్య లను తీర్చుకుంటూ ముందుకు సాగుతున్న భువ నగిరి కుమార్ ఆదివారం రోజున భువనగిరి లోని భువనగిరి కాలేజ్ గ్రౌండ్ లో వాకర్స్ ను కలిసి సమస్యలు తెలుసుకున్నారు, ప్రిన్స్ కార్నర్ వద్ద డ్రైనేజిని పరిశీలించారు. అనంతరం స్థానిక ఉడిపి హెూటల్ లో నాయకులు, కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేసారు. జగ్దేవ్ పూర్ బ్రిడ్జి రోడ్డును పరిశీలించి తక్షణమే మరమ్మత్తు చేయిస్తామని హామీ ఇచ్చారు.భువనగిరి పట్టణం కూడల్లలో లైట్లు లేకపోవడంతో ఈరోజు లైట్లు ఏర్పాటు చేయిస్తున్నామని అన్నారు.భువనగిరిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు.

# అమరుల స్ఫూర్తితో సంక్షేమ బోర్డు సాధిస్తాం

## సంగిశెట్టి క్రిష్టఫర్, టియుజెఎసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



వలిగొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు లక్ష్యంగా అమరుల స్ఫూర్తితో సంక్షేమ బోర్డు సాధిస్తామని తెలంగాణ ఉద్యమకాల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం ఆనాడు సమైక్య పాలకులకు ముచ్చెమటలు పట్టించి ఆంధ్ర పాలకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గత ప్రభుత్వాలు మోసం చేశాయని రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులు హక్కులను సాధించుకోవడం పెద్ద కష్టమేమి కాదని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను జూన్ రెండులోగా స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మంటి రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షు రాలు చేర్యాల సుగుణమ్మ, భువనగిరి మండల అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్, వలిగొండ మండల అధ్యక్షులు గాజుల యాదగిరి, మండల కార్యదర్శి మంటి లింగయ్య, గంగాధర్, సత్తయ్య, కానుకుంట్ల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి వుండాలి

## దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం తక్కళ్లపెల్లిలో రజక సంఘం వారు ఏర్పాటు చేసిన నూతన దేవాలయ విగ్రహ ప్రతిష్టాపనలో దేవరకొండ శాసనస భ్యులు బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు




తూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అన్నారు.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వము దేవాలయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. రజక సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు గుండ్లపెల్లి అనిత నరసింహారెడ్డి, ముద్ధం సత్యమ్మ, ముద్దం రవి, యేసు, గ్రామ రజక సంఘం సభ్యులు వారి బంధు వులు, జగన్, మమత శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, జడ్పీ టీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తక్కళ్లపెల్లి ప్రజలు, భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా ఈ దేవాలయం నిర్మాణంలో భాగంగా గ్రామ ఆడపడుచు రంగారెడ్డి జిల్లా గ్రామ వాస్తవ్యులు పుప్పాల యాదమ్మ కృష్ణయ్య పెద్ద కుమార్తె అల్లుడు మమత శ్రీనివాస్‌ను గజ స్థంభము ఏర్పాటు చేయించడం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.

సూర్య


# దేశంలోనే తొలి రాష్ట్రంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ

## – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాలతో కార్యక్రమంయాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భువనగిరి పట్టణ జగదాపూర్ చౌరస్తా అతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ జరిగింది. మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ విజయాలు ప్రగతి పతం సకల జన హితం మన ప్రజా ప్రభుత్వం మన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకుంటూ వస్తున్నాం ఒక సంవత్సరం నర లో దేశంలో రాష్ట్రంలో చేపట్టిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున ఉద్యోగ నియమాకాలు చేపట్టింది వివిధ శాఖల్లో 58 68 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం రాజు ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంపు గృహజ్యోతి ఉచిత విద్యుత్ 50 నుంచి 200 వరకు . 500 కు గ్యాస్ సబ్సిడీ సిలిండర్ ఇందిరమ్మ ఇల్లు ఇల్లు నిర్మించి పథకం ఐదు లక్షల వరకు రాజు యువ వికాస్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీలు యువకులకు నిరుద్యోగులకు 6000 కోట్లు సబ్సిడీ రుణాలు రైతులకు రెండు లక్షల రుణమాఫీ రైతు బారత పథకం సన్నధాన్యానికి 500 బోనస్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతులకు ఉచిత విద్యుత్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెట్టుబడి వెలువ ఎస్సీ వారికి వర్గీకరణ యంగ్ ఇండియా స్కూల్ యూనివర్సిటీ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకుల ఒకే క్యాంప్ ఆఫీస్‌లో ఉండేలా ప్రతి నియోజక వర్గంలో ఒక యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ పోలీస్ కుటుంబాల పిల్లలకు నాయనమైన విద్య అందించే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు చేయడం జరిగింది ప్రభుత్వ గురుకులాలు డైట్ కాస్మోటిక్ చార్జీలు పెంపు ఫ్యూచర్ సిటీ రీజినల్ రింగ్ రోడ్ ఉస్మానియా యూనివర్సిటీ, మెట్రో, మూసి పునర్జీవ, గాంధీ సరోవరం హైదరాబాద్ మురికినీటి మూసి నది ఉన్నది ప్రాజెక్టు ప్రభుత్వం చేపడుతుంది అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవరం తీర్చిదిద్దుతుంది నిరుపేదలకు సన్న బియ్యం దేశంలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ ప్రారంభించింది ప్రతి ఒక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నారు .రాబోయే రోజుల్లో బోనగిరి పట్టణం అభివృద్ధికి చేయాలని అన్నారు పార్టీ పట్టిష్ట కోసం కార్యకర్తలు స్థానిక సంస్థలు ఎన్నికలు రాబోతున్న సందర్భంగా ప్రజా ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ మాట్లాడుతూ దేశంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు రాబోయే రోజుల్లో పార్టీ పటిష్ట కు పాటుపడతామని అలాగే ప్రతి గ్రామాల పట్టణం ఇద్దరు చొప్పున నియమించి జెండా ఆవిష్కరణ పార్టీ నిబంధనలు బూతు స్థాయి పటిష్టత ఆ రోజుల్లో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించిన నాయకుడు డాక్టర్ ఎన్ఎస్ హార్డికర్ సేవాదళ్ బోర్డ్ ఏర్పాటు చేసినారు. శిక్షణ కార్యక్రమాలు వాలంటరీ తయారు చేసి గ్రామ గ్రామాన బ్రిటిష్ వారిని తరిమికొట్టే విధివిధానాలు చేసినారు కత్తి సాము కర్ర సామ్ మరెన్నో విద్యలు నేర్పించినారు స్వతంత్ర పోరాటంలో హిందుస్థాన్ సేవాదళ్ స్థాపించిన నాయకుడు అలాగే కాంగ్రెస్ సేవాదళ్ పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ వీళ్లం చేసినారు. ఎంతో త్యాగదనుల పోరాటం రాబోయే రోజుల్లో మన మాజీఎఐ సిసి అధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రధాని చేయడం లక్ష్యంగా పని చేస్తామని అన్న రూ రాబోయే రోజుల్లో యాదాద్రి జిల్లాలో అన్ని మండలాల్లో కమిటీలు వేసి బూతు స్థాయి గ్రామస్థాయి మండల టౌన్ సాయి నియామకంజరిపి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేచి చిస్తి, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్, కౌన్సిలర్ ఎండి లైక్ హైమద్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు దాకూరి ప్రకాష్, జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, తాడూరు నరసింహ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, బెండ శ్రీకాంత్, నక్కల ఆదినారాయణ, బర్రె నరేష్, నరాల జంగయ్య, పెంట ప్రవీణ్, కైరం కొండ వెంకటేష్, బిస్కుంట సత్యనారాయణ, గుర్రాల శ్రీనివాస్, చందు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణగిరిలో కన్నుల పండుగగా జరిగిన శ్రీ స్వర్ణగిరీశుడి కళ్యాణ మహోత్సవం



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అనంతరం లక్ష్మి మంటపంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ప్రశాంతంగా ముగిసిన గ్రామ పరిపాలన అధికారి పరీక్ష

## జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు




సూర్యాపేట కలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూభారతి చట్టం అమలులో భాగంగా అధికార వికేంద్రీకరణ ధ్యేయంగా, ప్రతి గ్రామానికి భూ సమస్యలను పరిష్కరించుట కొరకు ఒక రెవెన్యూ అధికారిని నియమించేందుకు నిర్వహించిన పరీక్ష ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తెలిపారు. ఆదివారం ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాలలో జరిగిన గ్రామ పరిపాలన అధికారి పరీక్ష కేంద్రమును ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామ పరిపాలన అధికారి పరీక్షకి 194 మందికి గాను 182 మంది హాజరయ్యారని 12 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల తహశీల్దార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ సుజాత, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్సిడీ పై విత్తనాలు ఎరువులు అందించాలి



మోత్కూర్, మేజర్‌న్యూస్ : వానాకాలం సీజన్ ప్రారంభం అవుతున్నందున రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సబ్సిడి పై అందించాలని రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయించే షాపులపై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించి వారిపై చర్యలు చేపట్టాలన్నారు. మండలంలో లైసెన్స్ లేని ఎరువులు, పురుగుల మందుల దుకాణాలను సీజ్ చేయాలని, ఎరువుల దుకాణాల వద్ద ధరల పట్టిక ఉండేలా చూడాలని, కొనుగోలు చేసిన రైతులకు రసీదులు ఇవ్వాలని కోరారు. రైతులను దోచుకుంటున్న దళారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే చాల మంది రైతులు రుణమాఫి కాక, సకాలంలో రైతు భరోసా అందక ఇబ్బందులు పడుతున్నారని, రుణమాఫి కాని రైతులదరికి ప్రభుత్వం వెంటనే రుణమాఫి చేసి సీజన్ ప్రారంభంలోనే రైతు భరోసా కూడ రైతుల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ములకలపల్లి కుమారికి నివాళులర్పించిన నాయకులు

మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండలం పరిధిలోని కొక్కిరేణి గ్రామం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ములకలపల్లి రాములు సతీమణి ములకలపల్లి కుమారి చిత్రపటానికి పూలమాలవేసి ఆదివారం నివాళులర్పించిన మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్ కాసర్ల కోటేశ్వరరావు, మునగాల గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావ్, ఓరుగంటి రవి, ఐతరాజు వీరయ్య, ఫోటు అశోక్ కుమార్, గట్టు ఉపేందర్, సిపిఎం జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు తుమ్మ సతీష్, గడ్డం వినోద్, వట్టపు చిన్న సైదులు, మండల నాయకులు ఎస్కే ఖాదర్, దైద సైదులు, కొక్కిరేణి డివైఎఫ్ఐ గ్రామ శాఖ అధ్యక్షుడు గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

